# పెన్ పవర్

తెలంగాణ రౌండప్

ఆదివారం | 1 జూన్ 2025 | పేజీలు 8


ఇరిగేషన్ మ్యాప్‌ను పరిశీలిస్తున్న జీహెచ్ఎంసి కమిషనర్ ఆర్.వి. కర్ణన్..



# ఫాక్స్‌సాగర్ చెరువును పరిశీలించారు..!

# నాలా కబ్జాలను విస్మరించారు..!

## తూ తూ మంత్రంగా జీహెచ్ఎంసీ కమిషనర్ ఆర్.వి కర్ణన్ పర్యటన..



జీడిమెట్ల ఫాక్స్‌సాగర్ చెరువు
1897-99 చారిత్రక నిర్మాణం..

- ప్రశ్నించిన మీడియాపై దురుసుగా వ్యవహరించిన ఇరిగేషన్ అధికారులు..
- ఓ చానల్ రిపోర్టర్ సెల్‌ఫోన్ గుంజుకున్న ఇరిగేషన్ ఔట్‌సోర్సింగ్ ఏఈ రామారావు..
- నార్త్ ట్యాంక్ డివిజన్‌లోనే దశాబ్దాలుగా, ఏఈ రామారావు, డిఈ నరేందర్ విధులు..
- రిటైర్డ్ అయిన రామారావు గత 12 ఏళ్ళుగా ఔట్‌సోర్సింగ్ ఏఈగా ఇక్కడే విధులు..
- బదిలీలకు అవకాశం లేకుండా పలుకుబడి తో డీఈ నరేందర్ ఇక్కడే విధులు..

- కుత్బుల్లాపూర్ సర్కిల్-25 పరిధిలో జీహెచ్ఎంసి కమిషనర్ కర్ణన్ పర్యటన..
- 1897 నాటి చారిత్రక నిర్మాణం ఫాక్స్‌సాగర్ చెరువును సందర్శించిన కమిషనర్..
- సుచిత్ర రోడ్డులో నాలాపై రెండు భారీ అక్రమ కట్టడాలను పరిశీలించక పోవడం విశేషం..
- పైప్‌లైన్ రోడ్డుపై ప్రతిపాదిత స్టీల్ వంతెన నిర్మాణంకై కమిషనర్ స్థల పరిశీలన..
- ఫాక్స్‌సాగర్ సుందరీకరణ సరే..! ముందు నాలా కబ్జాలపై దృష్టి పెడితే బాగుండేది..
- సిఎస్ఆర్ నిధుల దాతలను అన్వేషించాలని జోనల్ కమిషనర్‌ను ఆదేశించిన కమిషనర్..



-2లో

కుత్బుల్లాపూర్ సర్కిల్-25 పరిధిలో జీహెచ్ఎంసి కమిషనర్ ఆర్.వి కర్ణన్ పర్యటన తీవ్ర విమర్శలకు దారితీస్తుంది.. కమిషనర్ వెంట పర్యటించిన "ఇరిగేషన్ నార్త్ ట్యాంక్ డివిజన్" అధికారులు ఏఈ రామారావు, డీఈ నరేందర్‌లను కమిషనర్ సమక్షంలో..!ఫాక్స్‌సాగర్ చెరువు, నాలా కబ్జాలపై ప్రశ్నించడంతో..! మీడియా పట్ల దురుసుగా వ్యవహరించడంమే గాక, ఔట్‌సోర్సింగ్ ఏఈ రామారావు ఓ విలేఖరి సెల్ ఫోన్ గుంజుకోవడం ఇరిగేషన్ అవినీతిని ఎత్తి చపుతుంది.. నార్త్ ట్యాంక్ డివిజన్‌లో దశాబ్దాలుగా విధులు నిర్వహించే డీఈ నరేందర్, ఏఈలకు బదిలీలు లేకుండా విధులు నిర్వర్తిస్తున్నారని సర్వత్రా ఆరోపణలు వస్తున్నాయి.. మరోవైపు కుత్బుల్లాపూర్ నియోజకవర్గంలో 14 చెరువులు, నాలాల కబ్జాలకు ప్రధాన సూత్రదారులు కూడా ఈ ఇద్దరేనని, స్థానికులు ఆరోపించారు.. కబ్జాలను పరిశీలించకుండా, జీహెచ్ఎంసి కమిషనర్‌ను దృష్టి మళ్ళించడానికే ఆయన వెంట వచ్చారని, మీడియాపై దురుసుగా వ్యవహరించడమే అందుకు నిదర్శనం..

**మేడ్చల్ జిల్లా బ్యూరో, పెన్ పవర్, మే 31:**

# జూన్ 4న ఢిల్లీకి సీఎం రేవంత్



**హైదరాబాద్ పెన్ పవర్:**జూన్ 4న సీఎం రేవంత్ రెడ్డి , పీసీసీ చీఫ్ మహేశ్ కుమార్ గౌడ్ ఢిల్లీకి వెళ్లానున్నారు. పీసీసీ కార్యవ ర్గం, కేబినెట్ విస్తరణపై అధినాయకత్వం తో చర్చించనున్నట్టు తెలుస్తోంది. ఇప్ప టికే పలుమార్లు హస్తిన వెళ్లి ఈ రెండు అంశాలపై చర్చించారు. పీసీసీ కార్యవర్గందాదాపుగా ఖరారైందనే ప్రచారం జరిగినప్పటికీ అది కాస్తా పెండింగ్ లో పడిపోయింది. ఇదే తరుణంలో ఏఐసీసీ రాష్ట్రవ్యవహారాల ఇన్ చార్జి మీనాక్షి నటరాజన్ రాష్ట్రానికి వచ్చారు. ఇక్కడే ఉంటూ పలు జిల్లాల నేతలతో మాట్లాడుతూ ఫీడ్ బ్యాక్ తీసుకుంటున్నారు. డిస్ట్రబెన్స్ ఉన్న జిల్లాల్లో అందరినీ ఒక్కతాటిపైకి తెచ్చే ప్రయత్నం చేస్తున్నారు. జూన్ 4 న ఢిల్లీ వెళ్లనున్న ఈ ఇరువురు నేతలు ఈ సారి పీసీసీ కార్యవర్గం, కేబినెట్ లో ఖాళీగా ఉన్న మంత్రి పదవుల భర్తీపై పూర్తి స్థాయి క్లారిటీతో వస్తారనే చర్చ ఉంది. జూన్ ఫస్ట్ వీక్ లో మంత్రి వర్గ విస్తరణ ఉంటుందని ఇప్పటికే పీసీసీ చీఫ్ మహేశ్ కుమార్ గౌడ్ తెలిపారు. తెలంగాణ కేబినెట్ లో ఇప్పటి వరకు 12 మంది ఉన్నారు. ఇంకా ఆరుగురికి చాన్స్ ఉంది. దీని కోసం ఇప్పటికే ఆశావహులు ఎదురుచూస్తున్నారు. ఎవరికి వారు ప్రయత్నాలు చేస్తున్నారు.

# గ్రామ రెవెన్యూ సదస్సుల్లో..!

# అర్జీలపై అవగాహనా కార్యక్రమం..

## ఆర్డీవోలతో కలిసి అడిషనల్ కలెక్టర్ సూచనలు, సలహాలు..

- మేడ్చల్ జిల్లాలో జూన్ 3 నుండి నిర్వహించే గ్రామ రెవెన్యూ సదస్సులపై సమీక్ష..
- ఆర్డీవోలతో కలిసి అదనపు కలెక్టర్ విజయేందర్ రెడ్డి అవగాహనా కార్యక్రమం..
- సదస్సు నిర్వహించే గ్రామంలో ముందు రోజు గ్రామ ప్రజలకు తెలియజేయాలి..
- అర్జీలతో పాటు సంబంధిత డాక్యుమెంట్ల కాపీలను అందుబాటులో ఉంచాలి..

-3 లో



# ఫాక్స్‌సాగర్ చెరువును పరిశీలించారు..!

# నాలా కబ్జాలను విస్మరించారు..!



పైప్‌లైన్ రోడ్డులో స్టీల్ బ్రిడ్జ్ ప్రతిపాదిత వంతనకు స్థలం పరిశీలన..



మీడియాపై దురుసుగా వ్యవహరించిన ఇరిగేషన్ నార్త్ ట్యాంక్ డివిజన్ డీఈ నరేందర్..



కవరేజ్ చేసున్న విలేఖరి సెల్‌ఫోన్ గుంజుకున్న ఇరిగేషన్ ఔట్‌సోర్సింగ్ ఏఈ రామారావు.. పదవీవిరమణ పొంది పన్నెండు ఏళ్ళు..

- మొదటి పేజి తరువాయి

కుత్బుల్లాపూర్ జీహెచ్ఎంసి సర్కిల్–25 పరిధిలో జరుగుతున్న వివిధ పనులను జీహెచ్ఎంసి కమిషనర్ ఆర్.వి కర్ణన్ సందర్శించి పరిశీలించారు.. హైదరాబాద్ నగరానికి కీలకమైన సహజ ఆస్తిగా గుర్తించిన ఫాక్స్‌సాగర్ చెరువును ఆయన పరిశీలించారు.. 1897–99లో బ్రిటిషర్లు త్రాగునీటి కోసం నిర్మించిన చారిత్రక సరస్సు సుందరీకరణ కోసం, సిఎస్ఆర్ నిధుల దాతలను భాగస్వామ్యం చేసేందుకు అన్వేషించాలని కూకట్‌పల్లి జోనల్ కమిషనర్ అపూర్వ చౌహాన్‌ను జీహెచ్ఎంసి కమిషనర్ కర్ణన్ ఆదేశించారు.. అనంతరం జాతీయ రహదారి 44 నుండి చింతల్ వరకు పైప్‌లైన్ రోడ్డు ద్వారా చేపడుతున్న రోడ్డు విస్తరణ పనులను కమిషనర్ పరిశీలించారు. పైప్‌లైన్ రోడ్డుపై ప్రతిపాదించిన, స్టీల్ వంతెన నిర్మాణం కోసం స్థలాన్ని కూడా పరిశీలించారు.. ఫాక్స్ సాగర్ నుండి కెమికల్ నాలా వరకు డ్రైనేజీ డైవర్షన్ పైప్‌లైన్ విస్తరణ పనులను సమీక్షించిన కమిషనర్, పనులు వేగవంతం చేయాలని ఆదేశించారు.. ఎస్ఎన్‌డిపి పనులు పరిశీలించిన కమిషనర్, నాలాలో మట్టినింపడాన్ని గమనించి, ఇరిగేషన్, జీహెచ్ఎంసి సర్కిల్–25 అధికారులపై ఆగ్రహం వ్యక్తం చేశారు.. కమిషనర్ వెంట కూకట్ పల్లి జోనల్ కమిషనర్ అపూర్వ చౌహాన్,ఎస్ఎన్‌డిపి సిఈ కోటేశ్వరరావు, జోనల్ ఎస్ఈ చిన్నారెడ్డి, లేక్స్ ఈఈ నారాయణ, డిప్యూటీ కమిషనర్, టౌన్ ప్లానింగ్ అధికారులు ఉన్నారు..

**ఇరిగేషన్ అధికారులు ప్రాథమికంగా కనీస చర్యలు చేపట్టకుండా, వ్యవహరించిన తీరు సక్రమంగా లేకపోవడం వల్లనే.. ఆపరేషన్ హైడ్రాను ప్రభుత్వం ఏర్పాటు చేసింది.. ఇప్పుడు హైడ్రా కూడా పూర్తిస్థాయిలో చర్యలు చేపట్టడానికి వెనకడుగు వేస్తుందని, చారిత్రక నిర్మాణాలు ఫాక్స్‌సాగర్ నాలాపై అక్రమ కట్టడాలను హైడ్రా కూడా విస్మరిస్తోందని ఆరోపణలు వస్తున్నాయి..**

**కుత్బుల్లాపూర్ పరిధిలో 14 చెరువుల్లో ఆక్రమణలు అక్రమ నిర్మాణాలకు వత్తాసు పలికిన,ఇరిగేషన్ ఏఈగా రిటైర్ అయిన రామారావును సుమారు 12 ఏళ్ళుగా, స్థానిక టిఆర్ఎస్ ప్రజాప్రతినిధులు కొనసాగించడంపై ఆకుల సతీష్ ఫిర్యాదు మేరకు తొలగించి నప్పటికీ మళ్లీ శనివారం జిహెచ్ఎంసి కమిషనర్ పర్యటనలో మీడియాపై ఆయన వీరంగం ఏంటని సతీష్ ప్రశ్నించారు..? రిటైర్ అయిన రామారావుపై నార్త్ ట్యాంక్ ఇరిగేషన్ అధికారులకి అంత ప్రేమెందుకో అంటూ సతీష్ ఎద్దేవా చేశారు.. చెరువుల కబ్జాదారులకు సహకరించిన అవినీతి రామారావుపై క్రిమినల్ కేసు నమోదు చేయాలని..? విలేకరులపై దురుసుగా ప్రవర్తించిన ఇరిగేషన్ డిఈపై కూడా శాఖ పరంగా చర్యలు తీసుకోవాలని సతీష్ డిమాండ్ చేశారు..**



సుచిత్ర రోడ్డులో ఫాక్స్‌సాగర్ నాలా ఆక్రమణతో తిరుమల హైట్స్ అపార్ట్‌మెంట్..



తిరుమల హైట్స్ అపార్ట్‌మెంట్‌కి ఎదురుగానే, ఏకంగా నాలాపైనే భారీ అక్రమ నిర్మాణం.. అద్దెకు సిద్ధం..

## ఫాక్స్‌సాగర్ నాలాపై అక్రమ నిర్మాణాల సంగతేంటి సారూ..?




నాలాపై నిర్మించిన అక్రమ నిర్మాణం ఇదే.. అద్దెకు సిద్దంగా ఉంచారు..

## నాలా కబ్జాలో ఇరిగేషన్-జీహెచ్ఎంసి అధికారులదే కీలకపాత్ర..?

శాఖల సమన్వయంతో చెరువులు, నాలాలు, రక్షించడం చూశాం..! కానీ ఇరిగేషన్, జీహెచ్ఎంసి సర్కిల్–25 అధికారుల సమిష్టి కృషితో కబ్జాదారులకు అప్పగించడం ఇక్కడే చూస్తున్నాం..ఫాక్స్‌సాగర్ చెరువును 1897 లో నిర్మించగా..! చెరువు అలుగు నరుతో పాటు, సర్‌ప్లస్ వాటర్, మూసీనదిలో కిలిపేందుకు 1899 లోనే బ్రిటిషర్లు 200 ఫీట్ల నాలాను నిర్మించారు.. 125 ఏళ్ళ చారిత్రక నిర్మాణం ఫాక్స్‌సాగర్ నాలా కబ్జాలన కమిషనర్ పరిశీలించకుండానే పోవడం బాధాకరం..

స్థానిక సర్కిల్–25 అధికారులు, ఇరిగేషన్ అధికారులు, నాలా కబ్జాపై కేసులు పెట్టామని దాటవేసే ధోరణితో వ్యవహరిస్తూ..! నాలాపై అక్రమ నిర్మాణాలు పూర్తి చేయడానకి అధికారులదే కీలకపాత్ర.. చెరువును పరిశీలించారు..ఎస్ఎన్‌డిపి పనులనూ పరిశీలించారు.. నాలా ఆక్రమణ, నాలాపై అక్రమ నిర్మాణాలు మాత్రం వదిలేయడాన్ని పలు అనుమానాలకు తావిస్తోంది..

## ఫాక్స్‌సాగర్ నాలాపై అక్రమ నిర్మాణాల సంగతేంటి సారూ..?

కుత్బుల్లాపూర్ సర్కిల్–25 పరిధి జీడిమెట్ల విలేజ్‌లో 1897–99 నాటి చారిత్రక ఫాక్స్‌సాగర్ చెరువు, మూసీనదిని కలిపే నాలా, ఇరిగేషన్, జీహెచ్ఎంసి అధికారుల ధనదాహానికి ఆహూతి అవుతున్నాయి.. కుత్బుల్లాపూర్ డిప్యూటీ కమిషనర్ నర్సిమ్మ, జోనల్ కమిషనర్ అపూర్వ చౌహాన్‌తో కలిసి, ఫాక్స్‌సాగర్ చెరువును పరిశీలించిన జీహెచ్ఎంసి కమిషనర్ ఆర్.వి.కర్ణన్, నాలా కబ్జాలను పరిశీలించక పోవడం బాధాకరమని స్థానికులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.. ఫాక్స్‌సాగర్ నాలపై ఎస్ఎన్‌డిపి, పనులను పరిశీలించిన కమిషనర్, పక్కనే నాలాలో మట్టినింపడాన్ని గమనించి, ఇరిగేషన్ అధికారులపై ఆగ్రహం వ్యక్తం చేశారు..



అడిషనల్ కలెక్టర్‌తో ఆర్డీవోలు శ్యామ్‌ప్రకాష్, ఉపేందర్ రెడ్డి..

# గ్రామ రెవెన్యూ సదస్సుల్లో..! అర్జీలపై అవగాహనా కార్యక్రమం

## ఆర్డీవోలతో కలిసి అడిషనల్ కలెక్టర్ సూచనలు, సలహాలు..

- మేడ్చల్ జిల్లాలో జూన్ 3 నుండి నిర్వహించే గ్రామ రెవెన్యూ సదస్సులపై సమీక్ష..
- ఆర్డీవోలతో కలిసి అదనపు కలెక్టర్ విజయేందర్ రెడ్డి అవగాహనా కార్యక్రమం..
- సదస్సు నిర్వహించే గ్రామంలో ముందు రోజు గ్రామ ప్రజలకు తెలియజేయాలి..
- అర్జీలతో పాటు సంబంధిత డాక్యుమెంట్ల కాపీలను అందుబాటులో ఉంచాలి..



మేడ్చల్ జిల్లా అడిషనల్ కలెక్టర్ విజయేందర్ రెడ్డి..



**మేడ్చల్ జిల్లా బ్యూరో, పెన్ పవర్, మే :** మేడ్చల్ మల్కాజిగిరి జిల్లాలో జూన్ 3 నుండి నిర్వహించే గ్రామ రెవెన్యూ సదస్సులపై ఆర్డీవోలతో కలిసి అదనపు కలెక్టర్ విజయేందర్ రెడ్డి అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు.. రెవెన్యూ అధికారులకు, సిబ్బందికి అవసరమైన సలహాలను సూచనలను అందించారు.. శనివారం నిర్వహించిన ఈ సమావేశంలో జిల్లా అదనపు కలెక్టర్ విజయేందర్ రెడ్డి మాట్లాడుతూ రెవెన్యూ సదస్సులు ఏవిధంగా నిర్వహించాలనే ప్రక్రియను వివరంగా తెలియజేశారు.. రెవెన్యూ సదస్సు నిర్వహించే గ్రామంలో ఒకరోజు ముందుగానే గ్రామ ప్రజలకు తెలియజేయాలని, వారి అర్జీలతో పాటు సంబంధిత డాక్యుమెంట్ల కాపీలను అందుబాటులో ఉంచుకునేలా తెలపాలని సూచించారు.. ఏవిధమైన దరఖాస్తు అనే అంశాన్ని అర్జీల ఫారంలో నిర్దేశిత కాలమ్ వద్ద తప్పనిసరిగా కోడ్ చేయాలన్నారు. కేటగిరిల వారిగా అంశాలను పరిశీలించి అర్జీలను వెంట వెంటనే ఆన్‌లైన్‌లో నమోదు చేసుకోవాలని సూచించారు.. ల్యాప్ టాప్‌లు, స్టేషనరీ, ప్రింటర్లను, త్రాగునీటిని అందుబాటులో ఉంచుకోవాలన్నారు. రెవెన్యూ సదస్సులకు సరిపడా సిబ్బందిని కేటాయించాలన్నారు. అర్జీలలో సర్వే నెంబర్లను, భూ విస్తీర్ణం, ఏ విధంగా సంక్రమించింది అనే భూ వివరాలను స్పష్టంగా, తప్పనిసరిగా నమోదు చేయాలన్నారు. అర్జీల అంశం ధరణీలో ఉందా, లేదా అనే విషయాన్ని, ముందుగా పరిశీలించాలన్నారు. అర్జీలకు అవసరమైన రసీదులను దరఖాస్తుదారులకు తప్పనిసరిగా ఇవ్వాలన్నారు. అవసరమైన మేరకు నోటీసులు జారీ చేయాలని, క్షేత్రస్థాయి పరిశీలనలు చేయాలని సూచించారు. ప్రతిరోజు సాయంత్రం సదస్సులో వచ్చిన దరఖాస్తులపై నివేదిక తప్పనిసరిగా అందించాలన్నారు. ఆక్రమణకు గురైన ప్రభుత్వ స్థలాలను కూడా గుర్తించి వాటిని ప్రభుత్వ పరమయ్యే విధంగా చర్యలు తీసుకోవాలన్నారు. రెవెన్యూ సదస్సుల నిర్వహణలో ఏవైన సందేహాలుంటే ఆర్డిఓలను సంప్రదించాలని తెలిపారు. ఈ సమావేశంలో ఆర్డిఓలు ఉపేందర్ రెడ్డి, శ్యాంప్రకాష్, తహసీల్దార్లు, రెవెన్యూ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## ఎందుకన్నా అంత రిస్క్ చేశావ్..కొంచెం ఉంటే ప్రాణాలు పోయేవి..

# సెల్ఫీ దిగుతుండగా దాడి చేసిన పులి..వ్యక్తికి గాయాలు

**హైదరాబాద్ పెన్ పవర్:**పులిని దూరం నుంచి చూడాలనిపించిందనుకో..చూసుకో.. పులితో ఫొటో దిగాలనిపించిందనుకో.. కొంచెం రిస్క్? అయినా పర్వాలేదు ట్రై చేయొచ్చు..సరే చనువిచ్చింది కదా అని పులితో ఆడుకోవాలని చూస్తే మాత్రం. వేటాడేస్తది.. ఈ డైలాగ్? యమదొంగ సినిమాలోది కదా.. ఇప్పుడెందుకు అని అనుకుంటున్నారా.. యమదొంగ సినిమాలో జూనియర్? ఎన్టీఆర్? చెబితే.. ఇక్కడ జస్ట్? ఛేంజ్ పులి చెప్పినట్టుంది ఈసీన్ లో ..థాయ్? లాండ్? లో ఓ వ్యక్తి పులితో కాస్త చనువుగా ఉందామని ప్రయత్నించి ఆస్పత్రి పాలైన ఘటనకు సంబంధించిన వీడియో సోషల్?మీడియాలో బాగా వైరల్ అవుతోంది..ఆ కథేంటో తెలుసుకుందాం.. థాయ్ లాండ లోని ఫుకెట్ లోని టైగర్‌కింగ్ డమ్ వన్యప్రాణుల సంరక్షణ కేంద్రంలో పులి దాడి చేయడంతో ఓ ఇండియన్ కు స్వల్పంగా గాయాలయ్యాయి. ఆ వ్యక్తి పులితో సెల్ఫీ తీసుకునే ప్రయత్నంలో దాడి జరిగింది. సోషల్ మీడియా ప్లాట్ ఫాం X లో దీనికి సంబంధించిన వీడియో వైరల్ అయింది. అయితే ఫేమస్ పర్యాటక ప్రాంతాల్లో ఇలాంటి ఘటనలు అక్కడి భద్రతా ప్రమాణాలను, జంతువుల సంక్షేమంపై ఆందోళన రేకెత్తిస్తున్నాయి.



25 సెకన్ల ఈ వీడియాలో బాధిత వ్యక్తి పులి పక్కన నడుస్తూ కనిపిస్తున్నాడు. శిక్షకుడు దగ్గరలో కర్రతో నిలబడి పులిని కూర్చోమని సూచిస్తున్నాడు. అయితే ఈ క్రమంలో బాధిత వ్యక్తి సెల్ఫీ తీసేందుకు ప్రయత్నిస్తుండగా..పులి అకస్మాత్తుగా ఉద్రేకంతో అతనిపై దాడి చేసింది. వీడియో అతని అరుపులు వినిపిస్తున్నాయి. అప్పటి వరకు భలే సరదాగా అనిపించిన దృశ్యం కాస్త వాయిలెంట్ గా మారిపోయింది.

%శ%యూజర్? సిద్దార్థ్?శుక్లా ఈ వీడియోను షేర్? చేశారు. బాధిత వ్యక్తి ప్రాణాలతో బయటపడ్డాడని అని అడిగిన ప్రశ్నకు .. అవును చిన్న గాయాలతో బయటపడ్డాడని స్పందించారు.

అయితే ఈఘటనకు సంబంధించిన దృశ్యాలు నెటిజన్లలో ఆందోళన రేకెత్తించాయి.టూరిస్టుల భద్రత, వన్యప్రాణుల పర్యాటక నైతికత గురించి చర్చకు దారి తీశాయి.

ముఖ్యంగా పులిలాంటి ప్రమాదకరమైన జంతువులతో ఉన్నపుడు జాగ్రత్తగా ఉండాలని, ఫేమస్? టూరిస్ట్? ప్లేస్? అయిన ఫుకెట్? లోని టైగర్? కింగ్? డమ్? లో భద్రతాచర్యలు ఎందుకు పటిష్టంగా అమలు చేయడం లేదని ప్రశ్నించారు. ఏదీ ఏమైనా పులిలాంటి క్రూరమృగాలతో ఉన్నప్పుడు జాగ్రత్తగా ఉండటం మంచిదని సూచిస్తున్నారు.

# శిష్యుడి ముందు చూపు, ప్రేమను చూసి చలించిపోయిన గురువు..



**హైదరాబాద్ పెన్ పవర్:**పూర్వకాలంలో ఒక పండితుడు ఉండేవాడు. ఆయన దగ్గరకు చదువుకోవడానికి చాలామంది విద్యార్థులు వచ్చేవారు. వాళ్లకు విద్యనే కాకుండా సంస్కారాన్ని కూడా నేర్పేవాడు గురువు. ఆయన శిష్యరికంలో ఎంతోమంది ప్రయోజకులయ్యారు.

పవన్ అనే యువకుడు కూడా ఆయన దగ్గర విద్యనభ్యసించడానికి ఆశ్రమంలో చేరాడు. ఈ యువకుడు గురువుతో ఎంతో అనుకువగా ఉండేవాడు. గురు శిష్యుల మధ్య సాన్నిహిత్యం చాలా పెరిగింది. ఒకరోజు గురు శిష్యులిద్దరు కలిసి పని మీద వేరే గ్రామానికి బయలుదేరారు.

గురువును అగౌరవపరచకూడదన్న ఉద్దేశంతో పవన్ ఆయనకు ఒక అడుగు వెనకే నడుస్తూ ఆయన మాటలు వింటున్నాడు. అలా వెళ్తూ ఉండగా దారి మధ్యలో ఒక వాగు వచ్చింది. దాంతో గురువు శిష్యుడికి జాగ్రత్తలు చెప్తూ వాగులోకి దిగాడు. పవన్ వెంటనే గురువును ఒడ్డుకు లాగి, “గురువర్యా! ముందుగా నేను వాగు దాటుతా.” అని పోరు పెట్టాడు. గురువు కాస్త వెనక్కి తగ్గాడు. పవన్ సంతోషంగానే వాగు దాటాడు. ఆ తర్వాత గురువు కూడా ఆ వాగు దాటేశాడు. కొద్దిసేపటికి ఇద్దరూ ఒక చెట్టు కింద కూర్చొని సేదతీరారు. “నీకు తల బిరుసుతనం ఎక్కువ. నా మాటకు విలువ ఇవ్వకుండా నాకంటే ముందు నువ్వే వాగు దాటి నీ మాటే నెగ్గించుకున్నావు” అంటూ పవన్? ను నిందించాడు గురువు. “నేను కేవలం నా బాధ్యత నెరవేర్చా” అన్నాడు పవన్.

అపార్ట్ మెంట్ లో రెండో బాత్రూం ఎక్కడ ఉండాలి.. డైనింగ్ హాల్ ఎటువైపు ఉండాలి..?

“అదెలా?” ఆశ్చర్యపోతూ అడిగాడు గురువు. “అసలే ఇది వానాకాలం. వాగు ఉధృతంగా ప్రవహిస్తోంది. ఒకవేళ వాగును మీరు ముందే దాటితే, జరగరానిది ఏదైనా జరిగితే వేలమంది శిష్యులకు అన్యాయం చేసినవాడిని అవుతా. నాలాంటి వేలమంది శిష్యులు కలిసినా మీలాంటి ఒక గురువు తయారవ్వడం కష్టం. అదే మీరు క్షేమంగా ఉంటే నాలాంటి వాళ్లను ఎంతోమందిని తయారుచేయగలరు” అన్నాడు శిష్యుడు. ఆ మాట విని శిష్యుడి ముందుచూపును అర్థం చేసుకున్న గురువు అతడిని మనసారా దీవించాడు.

# ఒక్క రోజులో రూ.13వేల 700 కోట్లు పెరిగిన సంపద.. కారణం ఒక బొమ్మ, షాకింగ్




**హైదరాబాద్ పెన్ పవర్:** ఒక బొమ్మ నిజంగా మనిషిని ఊహించని సంపన్నుడిగా చేయగలదా అంటే ప్రస్తుతం అని నిజమే అని నిరూపించబడింది. అవును చైనాలోని ఒక బొమ్మల వ్యాపారి విషయంలో ఇది అక్షరాలా నిజమైంది. వివరాల్లోకి వెళితే చైనాకు చెందిన బొమ్మల తయారీ సంస్థ పాప్ మార్ట్ సీఈవో వాంగ్ నిన్జ్. వారు తయారు చేసిన లాబుబు బొమ్మ ఒక్కరోజులో ప్రపంచ వ్యాప్తంగా వైరల్ కావటంతో అతని సంపద ఏకంగా 1.6 బిలియన్ డాలర్లు అంటే భారత కరెన్సీ లెక్కల ప్రకారం రూ.13వేల 700 కోట్లు పెరిగిపోయింది. ఒక్క రాత్రిలో సక్సెస్ కొట్టడం అంటే ఇదే. దీంతో సదరు వ్యాపారి మ్మొత్తం సంపద 18.3 బిలియన్ డాలర్లకు చేరుకుంది.

ప్రస్తుతం అమెరికా చైనా మధ్య వాణిజ్య యుద్ధం కొనసాగుతున్నప్పటికీ అమెరికా నుంచి దీనికి విపరీతంగా కొనుగోళ్ల డిమాండ్ పెరిగింది. మిస్టర్ లంగ్ పుస్తకం ప్రకారం, లబుబు ఒక ఎల్ఫ్, ఎత్తైన చెవులు, తోక లేని, అమాయకత్వం నుండి దుష్టత్వం వరకు విభిన్నమైన ప్రత్యేకమైన ముఖంతో విభిన్నమైన అమ్మాయి. లాబుబు ఆమె దయగల పాత్రకు ఆరాధించబడుతుంది. అనేక సంవత్సరాలుగా లాబుబును 300 కంటే ఎక్కువ రంగులు, దుస్తులు, పరిమాణాలు, ఇతివృత్తాలలో తిరిగి తీసుకొచ్చారు. అందుకే ప్రజల్లో దీనికి డిమాండ్ కొనసాగుతూనే ఉంది.

## మైక్రోసాఫ్ట్ బాటలో.. వందలాదిమందిని

# తొలగించిన లింక్డ్ఇన్

**హైదరాబాద్ పెన్ పవర్:**ఐటీ కంపెనీల్లో లేఆఫ్స్ పరంపరం కొనసాగుతోంది. ప్రముఖ కంపెనీలు తమ వర్క్‌ఫోర్స్‌ను తగ్గించుకుంటున్నాయి. కంపెనీల నిర్వహణ, కొత్త టెక్నాలజీ అందిపుచ్చుకునే క్రమంలో లేఆఫ్స్? ప్రకటిస్తున్నాయి. ఈ క్రమంలో వేలాది మంది ఐటీ ఉద్యోగులు రోడ్డున పడుతున్నారు. ప్రపంచవ్యాప్తంగా సాగుతున్న లేఆఫ్ ప్రక్రియతో సాఫ్ట్ వేర్‌ఉద్యోగులు భయాందోళనకు గురవుతున్నారు. ప్రముఖ మైక్రోసాఫ్ట్ అనుబంధ సంస్థ లింక్డ్ ఇన్ తాజాగా లేఆఫ్స్ ప్రకంటించింది. వివరాల్లోకి వెళితే... మైక్రోసాఫ యాజమాన్యంలోని ప్రొఫెషనల్ నెట్ వర్కింగ్ ప్లాట్? ఫాం లింక్డ్ ఇన్ ఇటీవల కాలిఫోర్నియాలో 281 మంది ఉద్యోగులను తొలగించింది. ఇందుల్లో ఇంజనీర్లు, ఇతర ఉద్యోగులున్నారు. ఈ తొలగింపులు లింక్డ్ ఇన్ మాతృసంస్థ మైక్రోసాఫ్ట్ లో పెద్ద ఎత్తున తొలగింపుల్లో భాగంగా కనిపిస్తున్నాయి. మే ప్రారంభంలో దాదాపు 6వేల ఉద్యోగులను తొలగించింది మైక్రోసాఫ్ట్. ఏప్రిల్ లో కంపెనీ కోడ్ లో 30 శాతం కృత్రిమ మేధస్సు రాసింది. ఇది కంపెనీ ఉద్యోగుల కోతలకు కారణం కావచ్చని మైక్రోసాఫ్ట్ సీఈవో ప్రకటించిన తర్వాత ఇది జరిగింది. ఉద్యోగాల కోత వెనుక గల కారణాలు, తెగతెంపుల ప్యాకేజీల వివరాలు లేదా మరిన్ని తొలగింపులు జరుగుతాయని భావిస్తున్నారా అనే దానిపై లింక్డ్ఇన్ ,దాని మాతృ సంస్థ మైక్రోసాఫ్ట్ ఇంకా స్పందించలేదు.

## టెక్కీలతో పాటు ఏఐ ఏజెంట్లు వాడనున్న టీసీఎస్.. మరి ఐటీ జాబ్స్ సేఫేనా..?




**హైదరాబాద్ పెన్ పవర్:** ప్రస్తుతం కొనసాగుతోంది ఏఐ యుగం. ఇక్కడ జాబ్ సెక్యూరిటీ అనే పదానికి కార్పొరేట్ ప్రపంచంలో ప్రస్తుతం చోటే లేదు. రోజురోజుకూ మారిపోతున్న టెక్నాలజీ, దానికి అనుగుణంగా వస్తున్న మార్పులను అందిపుచ్చుకునేందుకు భారతీయ ఐటీ రంగంలోని కంపెనీలు సైతం ప్రస్తుతం వేగంగా అడుగులు వేస్తున్నాయి. ఇప్పటికే ఐబీఎం, కాగ్నిజెంట్ వంటి దిగ్గజ సంస్థలు ఏఐ వినియోగంతో ఖర్చులను తగ్గించుకోవటం, వర్క్ ఎఫీషియన్సీని పెంచటం వంటి పనిలో నిమగ్నమై ఉన్నాయి.

ఈ క్రమంలోనే తాజాగా ఐటీ సేవల దిగ్గజం టాటా కన్సల్టెన్సీ సర్వీసెస్ భారీగా ఏఐ ఏజెంట్లను పనిలోకి తీసుకురావాలని నిర్ణయించింది. ఇది ఇప్పటికే ఉన్న ఉద్యోగులకు అదనంగా ఏకకాలంలో పనిచేయనున్నాయని చైర్మన్ ఎన్ చంద్రశేఖరన్ వెల్లడించారు. వాస్తవానికి జనరేటివ్ ఏఐ అనేది కొత్త టెక్నాలజీ సైకిల్ కాదని ఇది మానవజాతి కోరుకుంటున్న మార్పుగా చంద్రశేఖరన్ అభిప్రాయపడ్డారు. ఈ క్రమంలో వ్యాపారాలు, ఐటీ రంగంలోని సంస్థలు తన వ్యవస్థలను మరింత సమర్థవంతంగా ఆటోమేట్ చేసేందుకు ముందుకెళుతున్నట్లు ఏఐ యుగంలో అర్థం అవుతోందని ఆయన అన్నారు. అందుకే తాము కూడా ఏఐ ఏజెంట్ల వినియోగానికి నిర్ణయించినట్లు షేర్ హోల్డర్లకు రాసిన లేఖలో చంద్రశేఖరన్ వెల్లడించారు. పపంచ వ్యాప్తంగా మారుతున్న పరిస్థితులు, భౌగోళిక రాజకీయ ఉద్రిక్తత పరిస్థితుల్లో వ్యాపార సంస్థలు ఖర్చులను తగ్గించుకోవాలని చూస్తున్నందున పని ప్రభావవంతంగా మార్చేందుకు ఏఐని వినియోగిస్తున్నట్లు చెప్పారు. 2025 ఆర్థిక సంవత్సరంలో టీసీఎస్ 30 బిలియన్ డాలర్ల వ్యాపార మైలురాయిని అధిగమించిందని చెప్పారు. అందుకే కంపెనీ ప్రస్తుతం కొత్త టెక్నాలజీలతో పనిచేయటం ఉత్తమ బెంచ్ మార్క్ ఐటీ సేవలను అందించటంపై దృష్టి పెట్టిందని చెప్పారు చంద్రశేఖరన్. ఇలాంటి వాతావరణంలో ఐటీ ఉద్యోగులకు జాబ్స్ ఖచ్చితంగా సేఫ్ అనే అంశం కాలం నిర్ణయాల్సిన విషయమేనని నిపుణులు అంటున్నారు.

## ఇకపై నెలలో 15 రోజులపాటు... రోజు రెండు పూటల... చౌక ధరల దుకాణాల ద్వారా రేషన్ సరుకుల పంపిణీ

**హైదరాబాద్ పెన్ పవర్:** పేదలకు ప్రభుత్వం అందించే రేషన్ సరుకుల చౌక ధరల దుకాణాలు గత ప్రభుత్వంలో మూసేసి, ఇంటింటికి అందిస్తాం అని రూ.1600 కోట్లతో వాహనాలు కొనుగోలు చేసి, ఇంటింటికి ఇవ్వడం మానేసి నెలలో 1-2 రోజులు మాత్రమే జంక్షన్లలో వాహనం నిలిపి ఇవ్వడంతో ఎంతోమంది పేదలకు ఆ సరుకులు అందక ఇబ్బందులుపడ్డారు. ఆ వాహనం ఎప్పుడు వస్తుందో తెలియక రోజువారీ పనులు మానుకొని, చిరుద్యోగాలకి సెలవు పెట్టుకోవాల్సి వచ్చేది. మిగిలిన రేషన్ బియ్యం, సరుకులను అక్రమంగా తరలిస్తున్న విషయంపై ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు నేతృత్వంలోని కూటమి ప్రభుత్వం పూర్తిస్థాయిలో విచారణ జరిపింది. వేలాది టన్నుల అక్రమ బియ్యాన్ని కాకినాడ, విశాఖ పోర్టుల్లో పట్టుకుంది. వీటిని అరికట్టేందుకు, ప్రతీ పేద కుటుంబానికి రేషన్ సరుకులు అందించేందుకు ఇకపై ప్రతి నెలా 1వ తేదీ నుంచి 15 వ తేదీ వరకు.. ఉదయం 8 గం.ల నుంచి 12 గం.ల వరకు అలాగే సాయంత్రం 4గం. ల నుండి 8 గం.ల వరకు రేషన్ డీలర్ల దుకాణాల వద్ద అందించనున్నాము.

# తొక్కే కదా అని పారెయ్యకండి.. ఇలా వాడితే మిమ్మల్ని మించిన క్రియేటర్ లేరు..!





**హైదరాబాద్ పెన్ పవర్:**అరటిపండు తొక్క.. పాడైపోయిన బ్రెడ్ ముక్క లాంటి వాటిని దేనికీ పనికిరావని పారేస్తుంటాం. అయితే, కొంచెం క్రియేటివ్ ఆలోచిస్తే.. వాటిని కూడా ఏదో ఒక దానికి ఉపయోగపడే విధంగా మార్చుకోవచ్చు. అది ఎట్లనో చూద్దాం!

ఇంట్లో తినకుండా మిగిలిపోయిన బ్రెడ్ ఉంటే దాన్ని పారేయాల్సిన పని లేదు. వాటిని బ్రెడ్ క్రౌటన్లుగా మార్చుకోవచ్చు. కాకపోతే అవి బూజు పట్టకుండా ఉండాలి. మిగిలిపోయిన బ్రెడ్ క్రౌటన్లుగా తయారు చెయ్యాలంటే.. ముందుగా బ్రెడ్ ని చిన్న చిన్న ముక్కలుగా కత్తిరించాలి. తర్వాత వాటిపై ఆలివ్ ఆయిల్ని చల్లి.. ఒవెన్లో గోధుమ రంగు వచ్చే వరకు బేక్ చెయ్యాలి! పాడైపోయిన బ్రెడ్తో ఇలా సాయంత్రం స్నాక్స్ తయారు చేసుకోవచ్చు.

**అరటి తొక్కలతో...**

అరటి తొక్క అంటే అందరికీ చులకనే. తిని పారేస్తుంటారు. కానీ, దానితోనూ ఉపయోగాలున్నాయి. అరటితొక్కతో లెదర్ బూట్లను పాలిష్ చేసుకోవచ్చు. షూ పాలిష్ అందుబాటులో లేనప్పుడు మీ ఇంట్లో అరటి పండ్లు ఉండే చాలు, మీ సమస్య తీరిపోయినట్లే. అరటి పండులో పొటాషియం పుష్కలంగా ఉంటుంది. మార్కెట్లో దొరికే షూ పాలిషుల్లో ఉండేది కూడా పొటాషియమే! అరటి తొక్క లోపలి భాగాన్ని ఉపయోగించి, షూ పాలిష్ చేసి, ఒక పొడి బట్టతో తుడిస్తే షూ మెరవడం ఖాయం!

గుడ్డు పెంకులతోకోడి గుడ్డులో ఎన్ని పోషకాలు ఉంటాయో పెంకుల్లో కూడా కొన్ని పోషకాలు ఉంటాయి. అవి మొక్కలకు సహజసిద్ధమైన ఎరువులుగా ఉపయోగపడతాయి. అందుకే గుడ్డు పెంకులను చెత్తబుట్ట పాలు చెయ్యకుండా మీ పెరట్లో ఎరువుగా వాడుకోండి. ఇది మీ మొక్కలకు పట్టే చీడలను తొలగించడంలో కూడా సాయపడ్తుంది.

**ఎక్స్పైర్డ్ బేకింగ్ సోడాతో**

అల్మారాలో గడువు ముగిసిన బేకింగ్ సోడా ఉంటే.. దాన్ని వృథాగా పారేయాల్సిన అవసరం లేదు. ఇది వంట గదిలోని కఠినమైన మరకలను వదిలించుకోవడానికి క్లీనింగ్ ఏజెంట్ లాగ ఉపయోగపడుతుంది. అంతేకాకుండా కుండలు, పాత్రల మీద ఏర్పడే మొండి మరకలను తొలగించడానికి కూడా ఉపయోగపడుతుంది.

**సుగంధ ద్రవ్యాలతో..**

ఇంట్లో ఎక్స్ పైర్డ్ అయిన సుగంధ ద్రవ్యాలు అంటే మెంతులు, యాలకులు, లవంగం, దాల్చినచెక్క, ధనియాలు లాంటి వాటితో కొవ్వొత్తుల పరిమళానికి వినియోగించవచ్చు. ఎలా అనుకుంటున్నారా? చాలా సింపుల్ కొవ్వొత్తుల మైనాన్ని కరిగించి మీకు నచ్చిన సుగంధ ద్రవ్యాలలో కలిపి కొవ్వొత్తులుగా తయారు చేయడమే. అలా చేస్తే కొవ్వొత్తి వెలిగించడం ద్వారా ఇంట్లో పరిమళాలు వెదజల్లేలా చేసుకోవచ్చు.

# మైక్రోసాఫ్ట్ బాటలో.. వందలాదిమందిని తొలగించిన లింక్డ్ఇన్




**హైదరాబాద్ పెన్ పవర్:** ఐటీ కంపెనీల్లో లేఆఫ్స్? పరంపరం కొనసాగుతోంది. ప్రముఖ కంపెనీలు తమ వర్క్?ఫోర్స్?ను తగ్గించుకుంటున్నాయి. కంపెనీల నిర్వహణ, కొత్త టెక్నాలజీ అందిపుచ్చుకునే క్రమంలో లేఆఫ్స్ ప్రకటిస్తున్నాయి. ఈ క్రమంలో వేలాది మంది ఐటీ ఉద్యోగులు రోడ్డున పడుతున్నారు. ప్రపంచవ్యాప్తంగా సాగుతున్న లేఆఫ్ ప్రక్రియతో సాఫ్ట్ వేర్ఉద్యోగులు భయాందోళనకు గురవుతున్నారు. ప్రముఖ మైక్రోసాఫ్ట్ అనుబంధ సంస్థ లింక్డ్ ఇన్ తాజాగా లేఆఫ్స్ ప్రకంటించింది. వివరాల్లోకి వెళితే...

మైక్రోసాఫ్ యాజమాన్యంలోని ప్రొఫెషనల్? నెట్ వర్కింగ్ ప్లాట్ ఫాం లింక్డ్ ఇన్ ఇటీవల కాలిఫోర్నియాలో 281 మంది ఉద్యోగులను తొలగించింది. ఇందుల్లో ఇంజనీర్లు, ఇతర ఉద్యోగులున్నారు. ఈ తొలగింపులు లింక్డ్? ఇన్? మాతృసంస్థ మైక్రోసాఫ్ట్ లో పెద్ద ఎత్తున తొలగింపుల్లో భాగంగా కనిపిస్తున్నాయి. మే ప్రారంభంలో

దాదాపు 6వేల ఉద్యోగులను తొలగించింది మైక్రోసాఫ్ట్. ఏప్రిల్ లో కంపెనీ కోడ్ లో 30 శాతం కృత్రిమ మేధస్సు రాసింది. ఇది కంపెనీ ఉద్యోగుల కోతలకు కారణం కావచ్చుని మైక్రోసాఫ్ట్ సీఈవో ప్రకటించిన తర్వాత ఇది జరిగింది. ఉద్యోగాల కోత వెనుక గల కారణాలు, తెగతెంపుల ప్యాకేజీల వివరాలు లేదా మరిన్ని తొలగింపులు జరుగుతాయని భావిస్తున్నారా అనే దానిపై లింక్డ్ఇన్ ,దాని మాతృ సంస్థ మైక్రోసాఫ్ట్ ఇంకా స్పందించలేదు.

# నీతా అంబానీకి ఏం దైవ భక్తి అండీ.. స్టేడియంలోనే పూజలు, స్తోత్రాలు చదివేస్తున్నారు..!

**హైదరాబాద్ పెన్ పవర్:**ఐపీఎల్ 18లో భాగంగా శుక్రవారం (మే 30) జరిగిన ఎలిమినేటర్ మ్యాచులో ముంబై ఇండియన్స్ ఘన సాధించిన విషయం తెలిసిందే. చివరి ఓవర్ వరకు ఉత్కంఠభరితంగా సాగిన ఈ హై ఓల్టేజ్ మ్యాచులో గుజరాత్?ను 20 పరుగుల తేడాతో ఓడించి ముంబై పల్టాన్స్ క్వాలిఫయర్ 2కు దూసుకెళ్లింది. ఈ మ్యాచ్?లో మొదట బ్యాటింగ్ చేసిన ముంబై 228 పరుగుల భారీ స్కోర్ చేసింది. ఎంఐ స్టార్ బ్యాటర్ రోహిత్ శర్మ 81, జానీ బెయిర్‌స్టో 47 పరుగులతో రాణించారు. అనంతరం 229 పరుగుల భారీ లక్ష్య చేధనకు దిగిన గిల్ సేన 208 పరుగులకే పరిమితమై ఓటమి పాలైంది.సాయి సుదర్శన్ (80), వాషింగ్టన్ సుందర్ (48) పోరాడినా చివర్లో ముంబై బౌలర్లు రాణించడంతో జీటీకి ఓటమి తప్పలేదు. ఇదిలా ఉంటే.. ఈ హై ఓల్టేజ్ మ్యాచులో ఓ ఆసక్తికర ఘటన చోటు చేసుకుంది. అదేంటంటే.. మ్యాచ్ ఉత్కంఠభరితంగా సాగుతోన్న సమయంలో ముంబై ఇండియన్స్ ఫ్రాంఛైజ్ ఓనర్ నీతా





అంబానీ స్టేడియంలో కూర్చొనే మతపరమైన ప్రార్ధనాలు చేశారు. గుజరాత్ ఇన్నింగ్స్ సమయంలో ఆమె ప్రార్ధనలు చేశారు. తన కుమారుడి పక్కనే కూర్చొని మ్యాచ్ మధ్యలో నీతా అంబానీ ప్రార్ధనలు చేసిన వీడియోలు సోషల్ మీడియాలో తెగా వైరల్?గా మారాయి. ఈ వీడియో చూసిన నెటిజన్లు ఫన్నీగా రియాక్ట్ అవుతున్నారు.
'నీతా అంబానీకి ఏం దైవ భక్తి అండీ.. స్టేడియంలోనే పూజలు, స్తోత్రాలు చదివేస్తున్నారు' అంటూ కొందరు కామెంట్స్ చేస్తుండగా.. గుజరాత్ బ్యాటర్స్ సాయి సుదర్శన్, వాషింగ్టన్ సుందర్ అద్భుతంగా ఆడుతుండటంతో "దేవుడా వాళ్లని త్వరగా ఔట్ చేసి ముంబైని గెలిపించు" అంటూ ఆమె దేవున్ని వేడుకుందని మరికొందరు కామెంట్స్ చేస్తున్నారు. ఈ వీడియో చూసిన ఇంకొందరు 'నీతా అంబానీ ప్రార్ధనలు ఫలించి ముంబై గెలిచింది' అంటూ ఛలోక్తులు విసురుతున్నారు. రోజువారీ అలవాటులో భాగంగా ఆమె ప్రార్ధనలు చేశారని కొందరు నీతా అంబానీకి మద్దతుగా నిలుస్తున్నారు.

# ఎమర్జెన్సీ సేవల్లో విప్లవాత్మక మార్పులు

- 'ది పవర్ ఆఫ్ త్రీ' క్యాంపెయిన్‌ను ప్రారంభించిన కేర్ హాస్పిటల్స్
- వేగం, నిపుణత మరియు సానుభూతితో కూడిన అత్యవసర వైద్య సేవలలో కొత్త మైలురాయి
- హైదరాబాద్‌లోని అన్ని కేర్ హాస్పిటల్స్‌కి 5+ టెక్నాలజీతో కూడిన అత్యాధునిక అంబులెన్సులు
- హైదరాబాద్ నగరానికి ఇదే తొలి పూర్తి స్థాయి ఎమర్జెన్సీ కవరేజ్
- 28 ఏళ్లుగా నమ్మకంగా సేవలందిస్తున్న కేర్ హాస్పిటల్స్

**హైదరాబాద్ పెన్ పవర్:**

భారతదేశంలో ప్రముఖ ఆరోగ్య సంస్థ అయిన కేర్ హాస్పిటల్స్, "ది పవర్ ఆఫ్ త్రీ" పేరుతో దేశవ్యాప్తంగా నూతన ప్రచారాన్ని ప్రారంభించింది. ఈ ప్రచారం ద్వారా, వేగవంతమైన స్పందన, నిపుణులచే చికిత్స, మరియు సానుభూతితో కూడిన సేవలపై దృష్టిపెట్టి, అత్యవసర వైద్య సేవల్లో దేశవ్యాప్తంగా కొత్త ప్రమాణాలను ఏర్పాటు చేయడం ఈ ప్రచార లక్ష్యం. ఈ కార్యక్రమంలో భాగంగా, కేర్ హాస్పిటల్స్, హైదరాబాద్ లోని అన్ని ఆసుపత్రులలో 5%+% అంబులెన్సులు ప్రారంభించింది. ఇవి అత్యవసర సేవలను వేగంగా, చాకచక్యంగా అందించేందుకు సహాయపడతాయి. ఇలాంటివి హైదరాబాదులో తొలిసారిగా చూడబోతున్నాం ం ఇది ఒక రకంగా సాంకేతికతతో వైద్య నైపుణ్యాలు కలసి పనిచేసే విధానం. రోగి పరిస్థితిని అంబులెన్స్‌లోనే ఆసుపత్రికి వెంటనే తెలియజేస్తారు. దీంతో డాక్టర్లు ముందుగానే సిద్ధంగా ఉంటారు. ఈ అంబులెన్సులు ఆసుపత్రితో సులభంగా మాట్లాడగలుగుతాయి, అవసరమైన సమాచారం వెంటనే షేర్ చేయగలుగుతాయి, లైవ్ ట్రాకింగ్ సహాయంతో ఆసుపత్రి ఎమర్జెన్సీ డాక్టర్లు త్వరగా స్పందించగలుగుతారు. రోగి సమాచారం సురక్షితంగా ఉంటుంది. తక్షణ అలర్ట్స్ మరియు రిపోర్ట్స్ ద్వారా చికిత్సను మెరుగుపరిచేలా కూడా సహాయపడతాయి. ప్రతి నిమిషం కీలకమైన పరిస్థితుల్లో, ఈ 5%+% అంబులెన్సులు మరిన్ని ప్రాణాలను రక్షించడంలో కీలక పాత్ర పోషిస్తాయి. ఈ కార్యక్రమం, 28 ఏళ్లుగా కేర్ హాస్పిటల్స్ అందిస్తున్న అత్యున్నత వైద్య సేవల ప్రయాణాన్ని ప్రతిబింబిస్తుంది. అత్యవసర మరియు ప్రత్యేక వైద్య చికిత్సల్లో నాణ్యత ఎలా మెరుగుపడిందో ఈ ప్రచారం ద్వారా తెలియజేస్తూ, భవిష్యత్తులో మరింత వేగవంతమైన, నాణ్యమైన వైద్యం అందించడానికి కేర్ హాస్పిటల్స్ ప్రామాణికతను చూపిస్తోంది. ఈ కార్యక్రమాన్ని, క్వాలిటీ కేర్ ఇండియా లిమిటెడ్ గ్రూప్ మేనేజింగ్ డైరెక్టర్ వరుణ్ ఖన్నా, గ్రూప్ చీఫ్ ఫైనాన్సియల్ ఆఫీసర్ విశాల్ మహేశ్వరి, గ్రూప్ చీఫ్ సేల్స్ అండ్ మార్కెటింగ్ ఆఫీసర్ శలభ్ డాంగ్, గ్రూప్ చీఫ్ ఆఫ్ మెడికల్ సర్వీసెస్ డా. నిఖిల్ మాథూర్, జోనల్ హెచ్ సిఓఓ బిజు నాయర్, ఎమర్జెన్సీ మెడిసిన్ విభాగాధిపతి డా. కిరణ్ కుమార్, కేర్ యొక్క ఇతర హాస్పిటల్ హెడ్‌లు %ం% సీనియర్ నాయకత్వంతో కలిసి ప్రారంభించారు. బంజారాహిల్స్‌లోని కేర్ హాస్పిటల్స్‌లో నిర్వహించైనా ఈ కార్యక్రమంలో సీనియర్ డాక్టర్లు, ఆసుపత్రి సిబ్బంది, మరియు అత్యవసర చికిత్సల ద్వారా ప్రాణాలు నిలిచిన రోగులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా వరుణ్ ఖన్నా మాట్లాడుతూ, "ఇది కేర్ హాస్పిటల్స్ మరియు భారతదేశంలో ఆరోగ్య సంరక్షణకు గర్వకారణమైన క్షణం. మూడు దశాబ్దాలుగా, కేర్ సమయానికి , నాణ్యమైన, హృదయపూర్వక సేవలకు ప్రతీకగా నిలిచింది. ఈ ఎమర్జెన్సీ రెస్పాన్స్ ప్రామాణికత ద్వారా, ఆ వారసత్వాన్ని కొనసాగిస్తూ దేశవ్యాప్తంగా కొత్త ప్రమాణాలను ఏర్పాటు చేస్తున్నాం. 'ది పవర్ ఆఫ్ త్రీ' క్యాంపెయిన్ ద్వారా వేగం, ప్రాప్యత మరియు నిపుణత్వం కలిసి ప్రాణాలను ఎలా రక్షించగలవో తెలియజేస్తున్నాం. ప్రతి రోగి మరియు వారి కుటుంబానికి %-% మేము అత్యవసర సమయాల్లో మీకు అండగా ఉంటామని హామీ ఇస్తున్నాం." అని తెలిపారు. 'ది పవర్ ఆఫ్ త్రీ' ప్రచారంలో భాగంగా కేర్ హాస్పిటల్స్ మూడు ముఖ్యమైన హామీలు ఇస్తోంది. ఎమర్జెన్సీ కాల్స్‌కు 3 రింగ్స్ లోపల స్పందిస్తారు హైదరాబాద్‌లో ఎక్కడైనా 30 నిమిషాల్లో అంబులెన్స్ రోగిని తీసుకెళు ్తంది

## ఖాజాగూడాలో క్రాఫ్ట్ క్లీనిక్ ,సెలూన్ ప్రారంభం

**హైదరాబాద్ పెన్ పవర్:** బ్యూటీ అండ్ వెల్ నెస్ రంగంలో ఉన్న విస్తృత ఉపాధి అవకాశాలను ఉమెన్ ఎంటర్ ప్రైనర్స్ అందిపుచ్చుకోవాలని ఎమ్మెల్యే అరికెపూడి గాంధీ అన్నారు .హైదరాబాద్ ఖాజాగూడలో నూతనంగా ఏర్పాటు చేసిన బాడీ క్రాఫ్ట్ క్లీనిక్ ,సెలూన్ ను ఎమ్మెల్యే అరికపూడి గాంధీ, సినీ డైరెక్టర్ తరుణ్ భాస్కర్ ప్రారంభించారు .బ్యూటీ అండ్ వెల్ నెస్ సేవలు అందించేందుకు హైదరాబాద్ లో బ్రాంచ్ ను ఏర్పాటు చేయడం అభినందనీయమని డైరెక్టర్ తరుణ్ భాస్కర్ అన్నారు . తమ మొదటి బ్రాంచ్ బెంగలూరులో ఏర్పాటు చేశామని... రెండవది హైదరాబాద్ లో ఏర్పాటు చేసినట్లు నిర్వహకులు తెలిపారు .

## బీఆర్ఎస్ బీజేపీలో కలిసే ప్రసక్తే లేదు..

**తేల్చిచెప్పిన ఎమ్మెల్సీ మధుసూదనాచారి**

**హైదరాబాద్ పెన్ పవర్:**బీఆర్ఎస్ బీజేపీలో కలిసే ప్రసక్తే లేదని ఎమ్మెల్సీ మధుసూదనాచారి తేల్చిచెప్పారు బీఆర్ఎస్ పార్టీ బీజేపీలో కలవబోతుంది అనే కొంతమంది వ్యక్తులు, కొన్ని రాజకీయ పార్టీలు చేస్తున్న కుట్రలను తీవ్రంగా ఖండిస్తున్నామని బీఆర్ఎస్ ఎమ్మెల్సీ మధుసూదనాచారి పేర్కొన్నారు. తెలంగాణ భవన్‌లో మధుసూదనాచారి మీడియాతో మాట్లాడారు. ఉమ్మడి ఏపీలో కాంగ్రెస్ వ్యతిరేకంగా టీడీపీ ఆవిర్భావం జరిగింది. ప్రతికూల పరిస్థితుల్లో కేసీఆర్ టీఆర్ఎస్‌ను స్థాపించారు. తెలంగాణ అంటే నక్సలైట్లు అన్న సందర్భంలో కేసీఆర్ పార్టీని పెట్టారు. కాంగ్రెస్, టీడీపీలకు ధీటుగా టీఆర్ఎస్ ఆవిర్భావం జరిగింది. ఇద్దరు బలమైన నాయకులు చంద్రబాబు, వైఎస్ఆర్‌ను కేసీఆర్ ఎదుర్కొన్నారు. తెలంగాణ సాధించి కేసీఆర్ సీఎం అయ్యి అభివృద్ధి చేశారు. బీఆర్ఎస్ పార్టీని బలహీనపర్చాలని కుట్ర పూరితంగా ప్రచారం చేస్తున్నారు. కాంగ్రెస్, బీజేపీ పార్టీలు తెలంగాణ ప్రయోజనాలను కాపాడవని ఆయన స్పష్టం చేశారు. కేసీఆర్ సీఎంగా లేనందుకు ప్రజలు బాధపడుతున్నారు. కేసీఆర్ పాలన చర్చకు వస్తే కాంగ్రెస్, బీజేపీల రాజకీయ పునాదులు కదులుతాయి. పరిపాలనలో కాంగ్రెస్, బీజేపీ ప్రజల మెప్పు పొందాలి. కేంద్రమంత్రుల భాష, వారి పాలన ప్రజలు అసహ్యించుకునే విధంగా ఉంది. కేసీఆర్ నాయకత్వం పట్ల ప్రజలు సానుకూలంగా ఉన్నారు. జూన్ 2వ తేదీన తెలంగాణ భవన్‌లో ఆవిర్భావ వేడుకలు జరుగుతాయి. కేసీఆర్ ఆలోచనలు నాకు తెలుసు. తెలంగాణ ప్రయోజనాలకు ఎట్టి పరిస్థితుల్లో భంగం కలగదు. తెలంగాణ ప్రజలు ఉన్నంతవరకు బీఆర్ఎస్ ఉంటుంది. పార్టీలో ఏ నిర్ణయం అయినా కేసీఆర్ తీసుకుంటారు. జూన్ 2వ తేదీన కాళేశ్వరం ప్రాజెక్టుపై మాజీ మంత్రి, ఎమ్మెల్యే హరీష్ రావు పవర్ పాయింట్ ప్రెజెంటేషన్ ఇస్తారు అని మధుసూదనాచారి తెలిపారు.

## అస్సాంలో భారీ వర్షాలు.. కొండచరియలు విరిగిపడి ఐదుగురు మృతి

**హైదరాబాద్ పెన్ పవర్:**అస్సాంలోని పలు జిల్లాల్లో వర్షాలు బీభత్సం సృష్టిస్తున్నాయి. గత 24 గంటల్లో కామ్రూప్(మెట్రో) జిల్లాలో కురుస్తున్న భారీ వర్షాల కారణంగా కొండచరియలు విరిగిపడి పిల్లలతో సహా ఐదుగురు ప్రాణాలు కోల్పోయారని రాష్ట్ర విపత్తు నిర్వహణ అథారిటీ (%ఒూణవిూ%) వెల్లడించాడు. వరదలు కామ్రూప్, కామ్రూప్ (మెట్రో), కాచర్ మూడు జిల్లాలను ప్రభావితం చేశాయని, ఐదు రెవెన్యూ సర్కిళ్లపై, 10,150 మందికి పైగా ప్రజలను ప్రభావితం చేశాయని పేర్కొంది.గౌహతిలో మూడు వేర్వేరు ప్రాంతాల్లో కొండచరియలు విరిగిపడినట్లు అధికారులు తెలిపారు. భారీ వర్షపాతం కారణంగా గౌహతిలోని అనేక ప్రాంతాలు జలదిగ్బంధమయ్యాయని చెప్పారు. భారీ వర్షాలు కురుస్తుండటంతో ట్రాఫిక్ అంతరాయాలు, చెట్లు కూలిపోవడం, స్థానికంగా కొండచరియలు విరిగిపడే ప్రమాదం ఉందని %ఒూణవిూ% హెచ్చరించింది.

## అత్యాధునిక సదుపాయాలతో

# గోశాలల ఏర్పాటు

**గోశాలల ఏర్పాటుకు కమిటీని ఏర్పాటుకు సిఎం రేవంత్ రెడ్డి ఆదేశం**

**హైదరాబాద్ పెన్ పవర్:** గోశాలల ఏర్పాటుకు కమిటీని ఏర్పాటు చేయాలని తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అధికారులకు సూచించారు. ఎంకేపల్లిలో ఏర్పాటు చేయనున్న గోశాల డిజైన్ ను సిఎం పరిశీలించారు. అభివృద్ధి, నిర్వహణ, సంరక్షణపై సమీక్ష నిర్వహించారు. నాలుగైదు రోజుల్లోగా డిజైన్ ఖరారు చేయనున్నట్లు తెలిపారు. అత్యాధునిక సదుపాయాలతో గోశాలల ఏర్పాటుకు కమిటీ పూర్తిస్థాయి ప్రణాళికతో జరగాలని సిఎం ఆదేశం ఇచ్చారు. గోసంరక్షణ, నిర్వహణ సులువుగా, వీలుగా ఉండేలా చేయాలని పేర్కొన్నారు. పశు, వ్యవసాయ వర్శిటీలు, కాలేజీలు, దేవాదాయ భూముల్లో గోశాలలు ఉండాలని అన్నారు. అందుబాటులో ఉన్న స్థలాలు గుర్తించాలని, కనీసం 50 ఎకరాలకు తగ్గకుండా గోశాలలు ఉండాలని తెలియజేశారు. పూర్తిస్థాయి బడ్జెట్ అంచనాలతో ప్రణాళికలు రూపొందించాలని రేవంత్ రెడ్డి స్పష్టం చేశారు.

## భారత్ ఉగ్రవాదాన్ని సహించదు



**హైదరాబాద్ పెన్ పవర్:** సాంప్రదాయకంగా వైవాహిక నిబద్ధతకు చిహ్నంగా ఉన్న సిందూర్ నేడు నారీ శక్తి (మహిళా శక్తి), జాతీయ శౌర్యానికి చిహ్నంగా మారిందని ప్రధాని నరేంద్ర మోడీ అన్నారు. శనివారం భోపాల్‌లో ప్రముఖ రాణి, సంఘ సంస్కర్త దేవి అహల్యాబాయి హెూల్కర్ 300వ జయంతి సందర్భంగా జరిగిన మహిళా సశక్తికరణ్ మహా సమ్మేళనంలో మోడీ మాట్లాడుతూ.. అహల్యాబాయి చెప్పినట్లుగా నాయకుడు ప్రజల జీవితాల్లో సంస్కరణలను తీసుకురావాలని ప్రధాని మోడీ అన్నారు. దేవుడిని ఆరాధించడం, ప్రజలను సేవించడం మధ్య దేవి అహల్యాబాయి ఎప్పుడూ తేడా చూపించలేదని చెప్పారు. పేదలకు సహాయం చేయడానికి, వారు జీవితంలో పురోగతి సాధించడానికి అహల్యాబాయి కృషి చేశారని ప్రధాని కొనియాడారు.అలాగే, ఆపరేషన్ సిందూరు గురించి మాట్లాడుతూ.. భారత్ ఇప్పటివరకు చేపట్టిన అతిపెద్ద సరిహద్దు ఉగ్రవాద వ్యతిరేక ఆపరేషన్ ఆపరేషన్ సిందూర్ అని అన్నారు.ఈ ఆపరేషన్.. దేశం ఉగ్రవాదాన్ని సహించదని స్పష్టమైన సందేశాన్ని పంపిందని ప్రధాని చెప్పారు. పాకిస్తాన్ దాడి చేస్తే, ప్రతిస్పందన బుల్లెట్లతో ఉంటుందని ఆయన అన్నారు. భారత్ తన సార్వభౌమత్వాన్ని, ప్రజలను కాపాడుకోవడంలో అచంచలమైన నిబద్ధతను ఈ ఆపరేషన్ ప్రదర్శించిందని మోడీ చెప్పారు.

# మూడు రోజులు కడపలో టిడిపి మహానాడు డ్రామా

**హైదరాబాద్ పెన్ పవర్:**మూడు రోజులు కడపలో టిడిపి మహానాడు డ్రామా అని మాజీ మంత్రి, వైసిపి నేత బొత్స సత్యనారాయణ విమర్శించారు. ఏడాదిలో ఏం చేశారో చెప్పుకోలేక ప్రజలను టిడిపి నేతలు మభ్యపెడుతున్నారని దుయ్యబట్టారు. శనివారం బొత్స మీడియాతో మాట్లాడారు. పెన్షన్ పెంపు తప్ప ఏ హామీ అమలు చేశారో చెప్పాలని నిలదీశారు. గతేడాది తల్లికి వందనం ఎగ్గొట్టారని, టెన్త్ క్లాస్ వ్యాల్యుయేషన్‌లో ప్రభుత్వ వైఫల్యం స్పష్టంగా కనిపిస్తోందని, 1650 మంది రీవ్యాల్యుయేషన్ చేయించుకున్నారని, ప్రభుత్వ చర్యలతో విద్యార్థుల భవిష్యత్ ప్రశ్నార్థకంగా మారిందని బొత్స చురకలంటించారు. గతంలో 500 మంది కంటే ఎక్కువ విద్యార్థులు రీవ్యాల్యుయేషన్ చేయించుకున్న దాఖలు లేవన్నారు.

# రసాభాసాగా మారినా మున్సిపల్ కౌన్సిల్ సమావేశం

**హైదరాబాద్ పెన్ పవర్:**
బేతంచర్ల నగర పంచాయతీ నందు మున్సిపల్ సమావేశాన్ని శనివారం నాడు నిర్వహించారు. ఈ సందర్భంగా కౌన్సిలర్ల మధ్య కొంత రసాభాస నెలకొంది, నీళ్లు అడిగితే జైలుకు పంపిస్తారా అని వార్డు కౌన్సిలర్ ఎల్లయ్య ప్రశ్నించారు. గత రెండు వారాల క్రితం నీటి పైపులైను లీకై కాలువలో ఉండడం ద్వారా కాలువ నీరు వాటిల్లో కలిసి మంచినీటితో రావడంతో అదే నీటిని తాగి రోగాల పాలు అవుతున్నామని కాలనీవాసులు ప్రశ్నించినందుకు వారిని పోలీస్ స్టేషన్కు పిలిపించి జైల్లో పెట్టిస్తారా? అని వార్డు కౌన్సిలర్ ఎల్లయ్య నిలదీయగా కౌన్సిలర్ల మధ్య రసాభాస నెలకొనగా ఉప చైర్మన్ నాగ వెంకటేశ్వర్లు కలగజేసుకొని వారికి సర్ది చెప్పారు. శనివారం నాడు బేతంచర్ల నగర పంచాయతీ నందు మున్సిపల్ సర్వసభ్య సమావేశాన్ని ఉప కమిషనర్ నాగ వెంకటేశ్వర్లు అధ్యక్షతన నిర్వహించారు. ఈ సందర్భంగా 12 అజెండాలతో కూడిన పనులకు గాను కౌన్సిలర్ ఆమోదానికి ఉంచారు. అనంతరం కౌన్సిలర్లు తమ వార్డులోని సమస్యలను కమిషనర్ దృష్టికి తీసుకువచ్చారు. ఈ సందర్భంగా కమిషనర్ హరి ప్రసాద్ సమాధానం ఇస్తూ వారి సమస్యలను త్వరితగతిన పూర్తి చేస్తామని వారికి హామీ ఇచ్చారు.

# ఎన్టీఆర్ భరోసా పింఛన్ పంపిణీ కార్యక్రమంలో పాల్గోన్నభూమా అఖిలప్రియ

**హైదరాబాద్ పెన్ పవర్:**ఆళ్లగడ్డ మున్సిపాలిటీ పరిధిలోని చింతకుంట్లలో ఎన్టీఆర్ భరోసా పింఛన్ పంపిణీ కార్యక్రమంలో ఎమ్మెల్యే భూమా అఖిలప్రియ పాల్గోన్నారు.ఎమ్మెల్యే భూమా అఖిలప్రియ మాట్లాడుతూ ఇచ్చిన మాట ప్రకారం చంద్రబాబు నాయుడు గారు పింఛన్ పెంచడమే కాకుండా ఒకటో తారీకు ఆదివారం కావడంతో ఒకరోజు ముందుగానే 31వ తేదీన పింఛన్ పంపిణీ చేసి శభాష్ అనిపించుకున్న నాయకుడు ఎవరైనా ఉన్నారంటే అది మన సీఎం చంద్రబాబు నాయుడు గారే...పింఛన్ తీసుకున్న మహిళలు సీఎం చంద్రబాబు నాయుడు సొంత కొడుకుల కంటే ఎక్కువగా చూసుకుంటున్న సీఎం చంద్రబాబు నాయుడుకి కృతజ్ఞతలు తెలియజేశారు...చింతకుంట్ల గ్రామంలో మహిళలందరూ సైడ్ కాలువలు సిమెంట్ రోడ్లు అడగడం జరిగింది త్వరలోనే అడిగినవన్నీ చేస్తానని చెప్పి మాట ఇచ్యచారు.



చంద్రబాబు నాయుడు ప్రవేశపెట్టిన మహిళలకు ఉచిత బస్సు ఆగస్టు 15 నుంచి ప్రారంభమవుతుందని అలాగే తల్లికి వందనం ఎంతమంది పిల్లలు ఉంటే అందరికీ త్వరలోనే వర్తిస్తుందని భూమా అఖిలప్రియ తెలిపారు.
మూడు రోజుల కిందట జరిగినటువంటి మహానాడుకు జనాలు ప్రభంజనంగా రావడంతో టీడీపీ ప్రభుత్వం అంటే ప్రజలకు ఎంత నమ్మకం ఉందో తెలుస్తుంది. టిడిపి కూటమి ప్రభుత్వం ఇచ్చిన హామీలన్నీ నెరవేరుస్తుంటే వైసీపీ నాయకులే ముక్కుమీద వేలు వేసుకొని ఎన్ని హామీలు ఎలా నెరవేరుస్తున్నారని ఆశ్చర్యానికి లోనవుతున్నారని ఎమ్మెల్యే భూమా అఖిలప్రియ తెలిపారు..

# అడ్డగుట్ట అర్బన్ హెల్త్ సెంటర్ ముందు సీపీఎం నేతల నిరసన

**హైదరాబాద్ పెన్ పవర్:**అడ్డగుట్ట అర్బన్ హెల్త్ సెంటర్ భవనాన్ని కూల్చి, 35పడకల ఆసుపత్రిని నిర్మించాలని ఎమ్మెల్యే పద్మారావు గౌడ్ చేస్తున్న ప్రయత్నం అవివేక చర్యఅని సీపీఎం సికింద్రాబాద్ కార్యదర్శి ఎం అజయ్ బాబు ఆగ్రహం వ్యక్తం చేశారు. ఈ నిర్ణయానికి వ్యతిరేకంగా ఆసుపత్రి ముందు సీపీఎం నేతలు నిరసన చేశారు. ఈ సందర్భంగా అజయ్ బాబు మాట్లాడుతూ 2006లో అప్పటి ఎమ్మెల్యే జయసుధ ఎంపీ అంజన్ కుమార్ యాదవ్ తో కలసి 50పడకల ఆసుపత్రికి శంకుస్థాపన చేయడంతో పాటు కోటి రూపాయల నిధులు కేటాయించారని తెలిపారు. 2009లో మరొక్క సారి అదే స్థలంలో పద్మారావు గౌడ్, అంజన్ కుమార్ యాదవ్ తో కలసి శంకుస్థాపన చేసి 2కోట్ల నిధులు కేటాయించారని పేర్కొన్నారు. ఐతే వరప్రసాద్, జగన్ మోహన్ రెడ్డి అనే భూకాభదారులు ఆ స్థలం తమదే నని కోర్టుకు వెళ్ళడం జరిగిందని అన్నారు. ప్రభుత్వం తరపున గట్టిగా వాదనలు వినిపించి స్థలాన్ని కాపాడాల్సిన రెవెన్యూ అధికారులు కాపాడకుండా వారికి తొత్తులుగా మారిపోయారని ఆరోపించారు. ఇప్పటికైనా ఎమ్మెల్యే పద్మారావు గౌడ్ పూనుకొని ఎక్కడైతే 50పడకల ఆసుపత్రికి శంకుస్థాపన చేశారో అక్కడే నిర్మాణం చేసి తన చిత్తశుద్ధిని చాటుకోవాలని విజ్ఞప్తి చేశారు. ఇంకా 50ఏళ్ల వరకు కూడా చెక్కు చెదరని స్థితిలో ఉన్న అర్బన్ హెల్త్ సెంటర్ ను యధావిధిగా కొన సాగించాలని డిమాండ్ చేశారు. అలా కాకుండా ఇక్కడి ప్రాథమిక చికిత్సా కేంద్రాన్ని వేరే ప్రాంతానికి తరలించి ఈ భవనాన్ని కూల్చి వేయాలని చూస్తే ప్రజలందరినీ ఏకం చేసి అడ్డుకుని తీరుతామని హెచ్చరించారు.

# ఆ పని వాళ్లిద్దరే చేశారు

**హైదరాబాద్ పెన్ పవర్:**
కన్నప్ప'కు సంబంధించిన విజువల్స్ ఉన్న హార్డ్ డిస్క్ మాయం అయ్యిందని 24 ఫ్రేమ్స్ ఫ్యాక్టరీ నిర్మాణ సంస్థలో ఎగ్జిక్యూటివ్ నిర్మాత విజయ్ కుమార్ పోలీసులకు ఫిర్యాదు ఇచ్చిన సంగతి తెలిసిందే. 'కన్నప్ప'లో రెబల్ స్టార్ ప్రభాస్ ఒక ప్రత్యేక పాత్రలో నటించారు. ఆయన సన్నివేశాలకు సంబంధించిన విజువల్ ఎఫెక్ట్స్ కొరియర్ ద్వారా రాగా... ఆ డిస్క్ మాయం అయ్యిందని ఫిల్మ్ నగర్ వర్గాల్లో వినిపించింది. ఇప్పుడు ఈ చోరీలో మనోజ్ హస్తం ఉందనే విధంగా విష్ణు వ్యాఖ్యలు సాగాయి.

**వాళ్ళిద్దరిపై విష్ణు మంచు అనుమానం...**

మనోజ్ దగ్గర రఘు, చరిత ఉద్యోగులు!

జూన్ 27న తెలుగుతో పాటు తమిళ, కన్నడ, మలయాళ, హిందీ భాషలలో భారీ ఎత్తున 'కన్నప్ప' విడుదల కానుంది. ఈ సందర్భంగా ప్రచార కార్యక్రమాలను ముమ్మరం చేశారు విష్ణు మంచు. శుక్రవారం చెన్నైలో ప్రెస్ మీట్ నిర్వహించారు అందులో హార్డ్ డిస్క్ మాయం కావడం గురించి విలేకరులు ప్రశ్నించగా..."మనోజ్ మంచు దగ్గర పనిచేసే రఘు, చరిత కన్నప్ప హార్డ్ డిస్క్ మాయం చేశారు. వాళ్లంతట వాళ్ళుగా హార్డ్ డిస్క్ తీశారా? లేదంటే ఎవరైనా చెబితే ఆ పని చేశారా? అనేది నాకు తెలియదు. ఈ చోరీ వెనుక ఉన్నది ఎవరనేది తెలియాలి" అని విష్ణు మంచు వ్యాఖ్యానించారు. మనోజ్ దగ్గర పని చేసే వ్యక్తులు అని చెప్పడం ద్వారా తమ్ముడు మీద ఆయన అనుమానం వ్యక్తం చేసినట్లు అయ్యింది.

## దేశవ్యాప్తంగా మళ్లీ విజృంభిస్తోన్న కరోనా వైరస్



**హైదరాబాద్ పెన్ పవర్:** దేశవ్యాప్తంగా మళ్లీ మహమ్మారి కరోనా వైరస్ విజృంభిస్తోంది. గత వారం రోజుల్లోనే కోవిడ్ పాజిటివ్ కేసులు ఐదు రెట్లు పెరిగాయని కేంద్ర ఆరోగ్య మంత్రిత్వ శాఖ వెల్లడించింది. ఇప్పటివరకు దేశవ్యాప్తంగా మొత్తం 2,700 కోవిడ్ కేసులు, ఏడు మరణాలు నమోదు అయ్యాయని తెలిపింది. ప్రధానంగా మూడు రాష్ట్రాల్లోనే ఎక్కువ కేసులు బయటపడుతున్నాయి. కేరళ, మహారాష్ట్ర, ఢిల్లీలో కరోనా తీవ్రత అధికంగా ఉందని చెప్పింది. కేరళలో 1,147 పాజిటీవ్ కేసులు నమోదు కాగా.. మహారాష్ట్రలో 424, ఢిల్లీలొ 294 కేసులు బయటపడ్డాయని ఆరోగ్య మంత్రిత్వ శాఖ పేర్కొంది.అధికారులు పరిస్థితిని పర్యవేక్షిస్తూ అప్రమత్తంగా ఉండాలని కేంద్రం ఆదేశించింది. మళ్లీ కరోనా విపత్తు వస్తే..ఎదుర్కొనేందుకు కేంద్రం పూర్తి సిద్ధంగా ఉందని కేంద్ర ఆరోగ్య, ఆయుష్ సహాయ మంత్రి ప్రతాప్రరావు జాదవ్ చెప్పారు.

## వృద్ధుడిఅంత్యక్రియలకు వెస్సో సహాయం

**హైదరాబాద్ పెన్ పవర్:**సత్తెనపల్లి కొటిలింగం పామిడిపాడు అగ్రహారం గుంటూరుకు చెందిన 83 సంవత్సరాల వృద్ధులు. ప్రస్తుతం ఓ చిన్న దేవాలయంలో పూజారిగా పని చేస్తూ స్వల్ప ఆదాయం తో జీవిస్తున్నారు. అంతకు ముందు ఆయన కార్పెంటర్ గా పనిచేశారు. వారి ముగ్గురు పెళ్లైన కుమార్తెలు ఇతర ప్రాంతాల్లో నివసిస్తున్నారు. వారు కూడా ఆర్థికంగా స్థిరంగా లేరు.కొటిలింగం కొన్ని రోజుల క్రితం తన భార్యను కోల్పోయారు. మే నెల 31 శనివారం రోజుఅంత్యక్రియలు నిర్వహించడానికి అవసరమైన ఖర్చులను భరించలేక కొటిలింగం వెస్సో ట్రస్ట్ ను సహాయానికి అభ్యర్థించారు. వెస్సో ట్రస్టీలు గౌరవ దాత శ్రీమతి తాళాబత్తుల శ్రీలక్ష్మి సహకారంతో పదివేల రూపాయలు కోటి లింగం నకు అందజేశారు.ఈ సందర్భంగా ట్రస్ట్ అధ్యక్షులు బంగారు తాతారావు మాట్లాడుతూ అంత్యక్రియలు వంటి పుణ్యకార్యానికి ఆర్థిక సహాయం అంద చేస్తున్న తాళాబత్తుల శ్రీలక్ష్మి సేవలను కొనియాడారు.

## ప్రపంచ పొగాకు వ్యతిరేక దినోత్సవంపై అవగాహన కార్యక్రమం

**హైదరాబాద్ పెన్ పవర్:** ప్రపంచ పొగాకు వ్యతిరేక దినోత్సవం సందర్భంగా శనివారం రోజున ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యాధికారులు డాక్టర్ శ్రీలక్ష్మి,డాక్టర్ రాగిణిల ఆధ్వర్యంలో వైద్య ఆరోగ్య సిబ్బంది ప్రజలకు అవగాహన సదస్సు నిర్వహించారు.ఈ కార్యక్రమంలో భాగంగా వైద్యాధికారిణులు మాట్లాడుతూ పొగాకు తీసుకోవడం వల్ల అనేక ఆరోగ్య సమస్యలు కలుగుతాయని,పొగాకు మన శరీరంలో ప్రతి అవయము నాశనం చేస్తుందని తెలిపారు.ఈ సందర్భంగా జీవితంలో పొగాకు మరియు వాటి సంబంధించిన ఉత్పత్తులను వాడనని ప్రతిజ్ఞ చేయించారు.పొగాకు వద్దు జీవితమే ముద్దు,సిగరెట్ పొగ జీవితానికి సెగ,పొగాకు వాడుట వద్దు క్యాన్సర్ బారిన పడవద్దు,ధూమపానం ఆరోగ్యమే కాదు జీవితాన్ని కూడా కాల్చివేస్తుందని ప్రజలకు అవగాహన కల్పించారు.ఈ కార్యక్రమంలో ఆయుష్ వైద్యాధికారులు జిలాని భాష, కమ్యూనిటీ హెల్త్ ఆఫీసర్ నిరంజన్ బాబు,హెల్త్ ఎడ్యుకేటర్ అక్బర్ బాషా, ఆరోగ్య పర్యవేక్షకులు కృష్ణమ్మ, సూర్యనారాయణ,ల్యాబ్ టెక్నీషియన్ విజయ్ కుమార్,హెల్త్ ప్రొవైడర్ అంజలి, ఆరోగ్య కార్యకర్తలు,ఆశా కార్యకర్తలు పాల్గొన్నారు.

# కల్వకుంట్ల ఫ్యామిలీ చార్ పత్తా సినిమా

**హైదరాబాద్ పెన్ పవర్:**
కవిత వివాదంపై స్పందించారు కేంద్రమంత్రి బండి సంజయ్. కల్వకుంట్ల ఆర్ట్స్ పతాకంపై కాంగ్రెస్ పార్టీ దర్శకత్వంలో కల్వకుంట్ల కవిత ప్రధాన పాత్రధారిగా 'చార్ పత్తా' సినిమాను నడిపిస్తోందన్నారు. ఇదంతా కాంగ్రెస్ ఆడుతున్న డ్రామా అన్నారు సంజయ్. ఇందులో కేసీఆర్ ను జోకర్ గా మార్చారని.. కవిత ఎపిసోడ్ తో ప్రజలకు ఏమైనా మేలు జరుగుతోందా? మీడియా కూడా ఆలోచించాలన్నారు. ఆరు గ్యారంటీలపై చర్చ జరగకుండా చిట్ చాట్ ల పేరుతో ప్రజల దృష్టి మళ్లించే కుట్ర జరుగుతోందని, గతంలో బీఆర్ఎస్ పాలనలో చాలా మంది ఎమ్మెల్యేలు బీజేపీతో టచ్ లోకి వచ్చినప్పుడల్లా, కేసీఆర్ ఆ పార్టీ ఎమ్మెల్యేలతో సమావేశమై బీజేపీతో పొత్తు పెట్టుకుంటామని, నాకు కేంద్ర మంత్రి పదవి ఇస్తారని మాయ మాటలు చెప్పి వాళ్లను బీజేపీలోకి వెళ్లకుండా చేసేవారని బండి సంజయ్ ఆరోపించారు.'బీఆర్ఎస్ అంటేనే కుటుంబ, అవినీతి పార్టీ. కవితను అరెస్ట్ చేయకుండా ఉండటానికి బీజేపీతో కలవడానికి బీఆర్ఎస్ ప్రయత్నించింది. ఈ అవినీతి, కుటుంబ పార్టీని మేం దగ్గరకు రానివ్వలేదు. కుటుంబ పార్టీలకు బీజేపీ దూరం. ఇవన్నీ తెలిసే ప్రజల దృష్టిని మళ్లించేందుకు కల్వకుంట్ల ఆర్ట్స్ ప్రొడక్షన్ లో కాంగ్రెస్ నిర్మాతగా, డైరెక్టర్ గా 'చార్ పత్తా' సినిమాను నడిపిస్తుందన్నారు. వాళ్లు ఎన్ని డ్రామాలాడినా బీఆర్ఎస్ ను దగ్గర తీసే ప్రసక్తే లేదన్నారు.కాంగ్రెస్ పార్టీ ప్రజలకు ఇచ్చిన 6 గ్యారంటీలను అమలు చేయడంలో ఘోరంగా విఫలమైందని, ప్రజలు తీవ్రమైన ఆగ్రహంతో ఉండటంతో వాళ్ల దృష్టిని మళ్లించేందుకు ఇటువంటి ఎత్తుగడలంటూ విమర్శించారు.



కాంగ్రెస్ ప్రభుత్వం 18 నెలలుగా టైంపాస్ పొలిటిక్స్ చేస్తోందన్నారు సంజయ్.ఆరు గ్యారంటీలపై చర్చ జరుగుతుంటే ఏదో ఒక అంశాన్ని తెరపైకి తీసుకొస్తున్నరని, బీఆర్ఎస్ సర్కార్ అవినీతి బయటపెట్టి కేసీఆర్ కుటుంబాన్ని జైలుకు పంపిస్తామన్నారు. కాళేశ్వరం, డ్రగ్స్, ఫోన్ ట్యాపింగ్, ఫాంహౌజ్, ఫార్ములా ఈ రేసు కేసుల విషయంలో కేసీఆర్, కేటీఆర్ లను అరెస్ట్ చేస్తామని చెప్పి మాట తప్పారు. కాంగ్రెస్ పై ప్రజలకు నమ్మకం పూర్తిగా పోయిందన్నారు.వేములవాడ రాజన్న ఆలయ పరిధిలో 18 గోవులు చనిపోవడంపై అధికారులు వ్యవహరిస్తున్న తీరు సరిగా లేదని, గోవులను కూడా రక్షించకపోతే ఎట్లా? సరైన సౌకర్యాలు కల్పించి వాటిని కాపాడాల్సిన బాధ్యత వాళ్లపై లేదా? గోవుల సంఖ్యకు తగినట్లుగా తగిన సౌకర్యాలు కల్పించేలా చర్యలు తీసుకోవడం అధికారులు విఫలమైయ్యారని ఆరోపించారు.రాజన్న ఆలయంలో భక్తుల సంఖ్య పెరుగుతోంది. ఆదాయం కూడా పెరుగుతున్నందున భక్తులకు అన్ని రకాల సౌకర్యాలు కల్పించి, భక్తులకు ఇబ్బంది లేకుండా చర్యలు తీసుకోవాలని కోరారు.తెలంగాణ సీఎం రేవంత్ రెడ్డి వ్యాఖ్యలు దేశద్రోహ వ్యాఖ్యలేనని బండి సంజయ్ అన్నారు. భారత సైన్యం ఆత్మస్థైర్యాన్ని దెబ్బతీసేలా సీఎం మాటలు ఉన్నాయని. పాకిస్తాన్ ఉగ్రవాదులను పెంచిపోషించేలా ఉన్నాయన్నారు. రాఫెల్ యుద్ద విమానాలను వినియోగించింది భారత సైన్యం. వాటిని విమర్శించడమంటే భారత సైన్యంపై కాంగ్రెస్ కు నమ్మకం లేనట్లుగా భావించాల్సి ఉంటుందన్నారు. ఆర్మీ చీఫ్ పై విశ్వాసం లేదా? మాట్లాడితే ఇందిరాగాంధీ గురించి మాట్లాడతున్నారని, ఇందిరా హయాంలో యుద్దం జరిగితే పాక్ ఆక్రమిత కాశ్మీర్ ను ఎందుకు స్వాధీనం చేసుకోలేకపోయిందని ప్రశ్నించారు. పాకిస్తాన్ ఉగ్రవాదులను ఎందుకు విడిచిపెట్టారని? కాశ్మీర్ లో రెండు జాతీయ జెండాలు, రెండు రాజ్యాంగాలకు అనుమతి ఇచ్చిందెవరు

కాంగ్రెస్సే కదా అన్నారు సంజయ్.పుల్వామా దాడిలో భారత సైనికులను చంపితే పాకిస్తాన్ భూభాగంలోకి చొరబడి ఉగ్రవాదులను మట్టుబెట్టిన చరిత్ర భారత సైన్యానికి ఉందని, అమెరికాలో సెప్టెంబర్ 11 దాడుల్లో ట్విన్ టవర్స్ పై ఉగ్రవాదులు దాడి చేస్తే 10 ఏళ్లదాకా ఒసామా బిన్ లాడెన్ ను పట్టుకోలేకపోయింది. కానీ పెహల్గామ్ ఘటన జరిగిన 15 నిమిషాల్లోనే పాకిస్తాన్ భూభాగంలోకి చొచ్చుకపోయి ఉగ్రవాదులను, ఉగ్రవాద శిబిరాలను మట్టుపెట్టిన గొప్ప చరిత్ర భారత సైన్యానికి ఉందన్నారు

# పవన్ కామెంట్స్ కరెక్ట్ కాదు

**హైదరాబాద్ పెన్ పవర్:**
థియేటర్స్ బంద్ అంటూ ఎవరూ అనౌన్స్ చేయలేదని పీపుల్ స్టార్ ఆర్ నారాయణ మూర్తి తెలిపారు. ఒకవేళ ఎగ్జిబిటర్లు బంద్ చేయాలని అనుకుంటే మూడు వారాల ముందు నోటీసులు ఇస్తారని ఆయన వివరించారు. ఈ విషయంలో ఆంధ్రప్రదేశ్ ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్, సినిమాటోగ్రఫీ మంత్రి కందుల దుర్గేష్ తీరు సరికాదని నారాయణమూర్తి అభిప్రాయపడ్డారు. డిప్యూటీ సీఎం స్థాయిలో ఉండి 'హరి హర వీరమల్లు' గురించి స్పందించడం ఏమిటని ఆయన ప్రశ్నించారు. 'హరి హర వీరమల్లు' సినిమా విడుదలకు ముందు థియేటర్స్ బంద్ చేయాలని ఆ నలుగురు నుంచి ఎగ్జిబిటర్స్ మీద ఒత్తిడి వచ్చినట్లు వినపడుతోందని వాటిపై విచారణ చేయాలని కందుల దుర్గేష్ ఏపీ హెూం సెక్రటరీని ఆదేశించిన సంగతి తెలిసిందే. వీరమల్లపై కుట్ర చేశారని ఎలా అంటారని ఆర్ నారాయణమూర్తి ప్రశ్నించారు. రెంటల్ సిస్టం వద్దని పర్సంటేజీ విధానం తీసుకురావాలని ఎగ్జిబిటర్స్ కోరుతున్న సంగతి తెలిసిందే. పర్సెంటేజీ విధానానికి నారాయణ మూర్తి ఓటు వేశారు. దయచేసి పర్సంటేజ్ సిస్టం తీసుకురావాలని పవన్ కళ్యాణ్‌కు విజ్ఞప్తి చేశారు. థియేటర్లకు ప్రేక్షకులు రావాలంటే తీసుకోవాల్సిన మార్పుల మీద చర్చించడానికి సిద్ధంగా ఉన్నానని చెప్పారు. సినిమా బడ్జెట్స్ బట్టి టికెట్ రేట్స్ పెంచడం సరికాదని ఆర్ నారాయణ మూర్తి చెప్పారు. అప్పట్లో 'మొఘల్ ఏ ఆజం', 'బెన్ హర్' వంటి సినిమాలకు పెంచలేదని గుర్తు చేశారు. ప్రజల దగ్గరకు రాజులు వచ్చేవారు... ఇప్పుడు? ఏపీలో కూటమి ప్రభుత్వం ఏర్పడిన తర్వాత తెలుగు చలన చిత్ర పరిశ్రమ ప్రముఖులు ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడిని కలవలేదని పవన్ పేర్కొన్న సంగతి తెలిసిందే. ఆ అంశం గురించి ఆర్ నారాయణ మూర్తి మాట్లాడుతూ... "పూర్వం ప్రజల దగ్గరకు రాజులు వచ్చేవారు. ఇప్పుడు ప్రభుత్వం దగ్గరకు రావాలని అడగటం ఏమిటి?" అని ఎద్దేవా చేశారు. గద్దర్ అవార్డులు ప్రకటించిన సందర్భంగా తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి నారాయణ మూర్తి థాంక్స్ చెప్పారు. ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం కూడా అవార్డులను తీసుకురావాలని ఆయన విజ్ఞప్తి చేశారు. ప్రభుత్వం ఇచ్చే పురస్కారాలు సినీ ప్రముఖులకు ఉత్సాహాన్ని భరోసాను ఇస్తాయని ఆయన వివరించారు.